# సత్యవాక్యము

# THE WORD OF TRUTH

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం గం 2-30 కు

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| సోమవారము | 9-00 to 9-15 p. m. |
| బుధవారము | 9-30 to 9-45 a. m. |

**హిందీ — SATYA SUSAMACHAR**

| | |
|---|---|
| మంగళవారము, గురువారము, శుక్రవారము | 9-00 to 9-15 p. m. |
| ఆదివారము | 1-30 to 1-45 p. m. |

**తమిళం — SATYA VAZHI**

| | |
|---|---|
| మంగళవారము | 5-30 to 5-45 p. m. |
| గురువారము, శుక్రవారము | 6-45 to 7-00 p. m. |

**మలయాళం — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| మంగళవారము, శుక్రవారము | 3-45 to 4-00 p. m. |

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ విన్పించండి.
తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి :


**S A T Y A V A N I**

P.O. Box. 80

K A K I N A D A – 533 001


రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - 80, కాకినాడ - 533 001

ఎడిటర్ :
జె. సి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం

సంచిక 9 ఏప్రిల్ 1985 సంపుటి 5

## సంపాదకీయము

### బైబిలు రిఫరెన్సులు, కొటేషన్లు

*(Scripture references and Quotations)*

నేను, నా సహోదరులు వ్రాసే బైబిలు వ్యాసాలలో మేము తరుచు బైబిలు వాక్యాలను వ్రాస్తాము, వాటి రిఫరెన్సులను కూడా వ్రాస్తాము. ఈ సంగతిని బహుశ నీవు గమనించే యుంటావు. ఈ అలవాటునుగూర్చి బహుశ నీవు ఆలోచించి యుండవచ్చును. ఈ యలవాటును గూర్చిన సంశయాలేమైనా యుంటే, వాటిని నిర్మూలించడానికి నేనిక్కడ ప్రయత్నిస్తాను.

ఈప్రశ్నలో అధికారం ఇమిడియున్నది మతపరంగా నాకేమీ అధికారం లేదు. మతసంబంధవిషయాల్లో యితరులవలె నా అభిప్రాయాలు, భావాలు యేమీ ప్రయోజనకరమైనవి కావు. ఒకడు తన ఊహానుబట్టి ఖన భావములు చెప్పరాదని పేతురుకూడా చెప్పాడు (2 పేతురు 1:20). అనేకులు తమ్మును తామే అధికారులుగా నిర్ణయించుకొనినందున క్రైస్తవలోకంలో సమస్యలు ఉద్భవించుచున్నాయి. వారు దేవుని చిత్తాన్ని గాక, తమ సొంత భావాలనే తెలియజేస్తారు. మేము

గొప్ప వారము గనుక మేమేమి చెప్పినను సరిపోతుందని వారు అనుకొంటారు. అయితే అది యట్లు కానేకాదు. అట్టివారు తమ్మును తామును, యితరులను మోసగించుచున్నారు. మానవుడు మానవుడుమాత్రమే. అతనికి రక్షకుడు కాదు, తన్ను తానుగాని, యితరులనుగాని రక్షించుకొలేడు. అతడు దేవుని వాక్యాన్ని చెబితేనేగాని, దేవునికొరకు ఎట్లు మాట్లాడగలడు? తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదని, యిర్మియా ప్రవక్త అలనాడెప్పుడో పలికాడు (యిర్మియా 10:23)

నేను బైబిలు రిఫరెన్సులు, కొటేషన్లు ఎందుకు ఇస్తానంటే నేను చెప్పే అంశాలను దేవుని వాక్యంతో బలపరచుచున్నాను. ఇలాగ చేయడంలో, నేను చెప్పేది నిజంగా నా మాటలు కాదుగాని, త వాక్యంలో దేవుడు చెప్పిన మాటలేనని నేను చూపించుచున్నాను నా మాటను కాదుగాని, దేవుడు తన వాక్యంలో యేమి చెప్పాడో దాన్ని అంగీకరించాలని నేను మిమ్మును కోరుచున్నాను. నేను నా మాటలతోనే చెప్పినను, దానికి బైబిలు రిఫరెన్సునిస్తే, ఆ బో దేవుని వాక్యమునుండే వచ్చుచున్నదని నా యభిప్రాయము.

ఒక్కొక్కసారి నా అంశాన్ని, లేక ఉపదేశాన్ని బలపరచుటకొరకు వాక్యభాగాన్ని ఎత్తి వ్రాస్తూయుంటాను. అట్లు చేయడంలో, ప్రియ చదువరీ, ఆ యంశముపై దేవుని వాక్యం యేమి చెబుతుందో నీకు నీవే చూచుకోగలవు. మరికొన్ని సార్లు స్థలంయొక్క పరిమితివలన లేక అనేక రిఫరెన్సులు ఉండుటవలన, ఆయా రిఫరెన్సులను మాత్రమే యివ్వడం జరుగును. అప్పుడు నీవు ఆ వ్యాసాన్ని చదువునప్పుడు, నేను చెప్పేది దేవుని వాక్యంనుండియే బలపరుస్తున్నానని నీవు చూడగలవు. కావాలంటే యివ్వబడిన రిఫరెన్సులను బైబిలులో చూచి అది యేమి చెప్పుచున్నదో నీకు నీవే తెలిసికోగలవు.

కొందరు తాము చెప్పే మాటలను చారిత్రిక ఆధారములనుండి, గతంలోను, ప్రస్తుతంలోను యున్న మతనాయకులనుండి, విశ్వాస

ప్రమాణములు మొదలగు పుస్తకములనుండి బలపరచ చూస్తారు. వారు చెప్పే మాటలు వారి డినామినేషన్ యొక్క విశ్వాస ప్రమాణ పుస్తకంతో ఏకీభవించినంతకాలము వారు చెప్పేది అధికారయుక్తమైనదని వారి యభిప్రాయము. మరికొందరు మానసిక శాస్త్రముపైన, వేదాంతాలపైన ఆధారపడ్తారు. అయితే వీటన్నిటికి దేవుని వాక్యంతో యేమి పని? యేమీ లేదు, గాని మానవకల్పిత బోధలను, ఆజ్ఞలను దేవుని వాక్యం మాత్రం ఖండించుచున్నది (మార్కు 7:7). క్రైస్తవ్యంలో ఒకే ఒక్క అధికారి యున్నాడు. ఆయన యేసుక్రీస్తు. "పరలోకమందును, భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నదని" క్రీస్తే చెప్పాడు (మత్తయి 28:18). సమస్తాధికారము ఆయనకే చెందుతుందని ఆయన చెప్పుచున్నాడు. సమస్తము ఆయన పేరిట చేయాలని పౌలు ప్రకటించాడు (కొలస్స 3:17). మనము స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణ నియమములో నిలిచి యుండాలని, వాక్యప్రకారము ప్రవర్తించువారమై యుండాలని యాకోబు చెప్పాడు. (యాకోబు 1:25, 22). అప్పుడు మాత్రమే ప్రభువు మనలనుగూర్చి సంతోషిస్తాడు.

యేసుప్రభువుకూడ ఆయన బోధలోను, ఉపదేశములోను ...సుచు పాతనిబంధన ప్రవక్తల లేఖనములను ఎత్తి చూపించేవాడు. ఉదాహరణకు ఆయనను శోధించడానికి అపవాది వచ్చినప్పుడు, పాత నిబంధనలోని వాక్యాన్ని ఎత్తిచూపించి, అలాగని వ్రాయబడి యున్నదని చెప్పేవాడు (మత్తయి 4:1-11). దేవుడు విగ్రహారాధకులను, సణిగేవారిని నాశనం చేసాడని చూపించడానికి అపొ. పౌలు నిర్గమ 32:6 ను, సంఖ్యా 14:2 ను ఎత్తి చూపించాడు. మరల 1 కొరింథీ 10:11 లో అతడిట్లు ముగించుచున్నాడు: "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను". యాకోబు పత్రిక 2వ అధ్యాయములో, దైవా

వేర లేఖకుడు అబ్రాహాము, రాహాబులను గూర్చి తెలియజేస్తూ వారు
తమ విశ్వాసాన్ని క్రియలద్వారా నిరూపించారని, అల్లే మనమును
క్రియలద్వారా మన విశ్వాసాన్ని నిరూపించాలని అతడు తెలియ
జేసాడు. మనం అనేక ఉదాహరణలను చెప్పుకోవచ్చు గాని పురాతన
కాలపు దేవుని వర్తమానాన్ని అందించేవారు తాము చెప్పేది
"యెహోవా ఈలాగు చెప్పుచున్నాడనే" మాటతో బలపరచేవారని
తెలియజేయడానికివి చాలు. ఈనాడు మనముకూడా అల్లే ఎందుకు
చేయకూడదు ?

నీవొక బోధకుని ప్రసంగాన్ని వినేటప్పుడు అతడు చెప్పేదానికి
బైబిలులో ఎక్కడా ఆధారం చూపించకపోతే అతనిని నీవు విశ్వసించ
నక్కర్లేదు. కొందరు లేఖనాలను ఎత్తి చూపిస్తారుగాని వాటిని అప
సవ్యంగా వినియోగిస్తారు. ఎవడైనా దేవుని చిత్తాన్ని బోధిస్తున్నానని
చెబుతు యుంటే, అట్టివాడు చెప్పేది వినడానికి కొన్ని నియమాలను
నీవు మనసులో యుంచుకోవాలి. మొదటిగా, దేవుని వాక్యమే
సత్యము. అది ఎన్నడు స్వయంవిరుద్ధంగా యుండదు (యోహాను
17:17). రెండవదిగా, దేవునికి ఒకేఒక్క మార్గమున్నది; అంటే
ఆయనే రక్షకుడు. పరలోకానికి వెళ్లే మార్గం ఆయన ఒక్కడే
(యోహాను 14:6). ఆయన అందరినీ ఒకేలాగున రక్షిస్తాడు (మార్కు
16:16). తనకు విధేయులైన వారందరినీ ఒకే సంఘముతో చేర్చు
తాడు (అపొ.కా. 2:47). ఆయన ప్రజలాయన నామాన్ని ధరిస్తారు
(1 పేతురు 4:16). అందరు ఒకేలాగున ఆరాధించాలి (యోహాను
4:24). పరలోకానికెళ్ళడానికి అందరు ఆయనకు నమ్మకంగా జీవిం
చాలి (ప్రక 2:10). దీనికి భిన్నంగా, లేఖనములకు విరుద్ధంగా యున్న
దానిని ఎవడైనను బోధించుచున్నయెడల అతడు తప్పుడు బోధను
చేయుచున్నాడు. అపొ. యోహాను ఇట్లు చెప్పాడు : "ప్రియులారా,
అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్లి యున్నారు

గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (1 యోహాను 4:1). మూడవదిగా, క్రీస్తును వెంబడించువారందరు ఒకే విశ్వాసమును, ఆచరణను కలిగియుందురు. ఒకే బోధను బోధింతురు. గనుక వారి మధ్య ఐక్యత యున్నది (యోహాను 17). వారి ఫలములవలన మీరు వారిని తెలిసికొందురని క్రీస్తు చెప్పాడు (మత్తై 7:16). గనుక వీటివలన, మరికొన్నిటివలన కూడ ఒకడు సత్యాన్ని ఉపదేశిస్తున్నాడో లేదో సులభంగా మనము చెప్పగలము.

క్రీస్తవుడైనవాడు, దేవుని చిత్తాన్ని ప్రకటించేవాడు, సర్వ సృష్టికి సువార్తను ప్రకటించడానికి సంపూర్తిగా ప్రతిష్ఠించుకొనిన వాడై యుండాలి (మార్కు 16:15). అతడు దేవుని వాక్యాన్నే బోధించాలి (2 తిమో 4:1-4). దానికి కలపకూడదు, తీసివేయకూడదు (ప్రక 22:18, 19). సువార్తలో శక్తియున్నది (రోమా 1:16, 17). దేవుని వాక్యం శక్తివంతమైనది (హెబ్రీ 4:12). అయితే మానవుడు విశ్వసించి, విధేయతచూపి రక్షింపబడాలంటే, అది ఒక్కటి మాత్రమే ప్రకటింపబడాలి (1 పేతురు 1:22, 23).

మిత్రులారా, మేమేమి నమ్ముచున్నామో, ఎందుకు నమ్ముచున్నామో మాకు తెలుసు - అది దేవుని వాక్యంపై ఆధారపడియున్నది. మీరు, మిగతావారందరు దీన్ని తెలిసికోవాలని మా కోరిక. మేమేమి నమ్ముచున్నామో, దేన్ని బోధిస్తున్నామో దాన్ని దేవుని వాక్యంనుండి మీకు చూపించగోర్తాము. సత్యాన్ని గూర్చి మేము సిగ్గుపడువారము కాము. దాన్నిగూర్చి ప్రశ్నించితే మేము భయపడము. ప్రతివారితోను వాక్యాన్ని ధ్యానించడానికి మేము సంసిద్ధులమే. దేవుని వాక్యంనుండి సత్యాన్ని మీకు మేము చూపించగలిగితే, మీరు దాన్ని అంగీకరిస్తారనే మా నిరీక్షణ. మేము ఏ విషయంలోనైనా తప్పులో యుంటే దాన్ని మీరు మాకు చూపిస్తే,

మిమ్మల్ని మా మిత్రులుగా ఎంచుకొంటాము. సరిగదా సత్యంవైపు మా దృష్టి మళ్ళించబడిందని దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాము. మీరు, నేను, మిగతా ప్రజలందరు లేఖనములను గూర్చి ఇట్టి స్వభావము కలిగియుంటే, మనందరికి తప్పక మేలు జరుగుతాది.

---

## అభివృద్ధి జెందే సంఘాలు కలిగియుండుటెట్లు?

## (*How to have growing Churches*)

సంఘము అభివృద్ధి జెందాలని ప్రతివాడు కోరుకొంటాడు. అయితే సంఘము అభివృద్ధి జెందడం యెలాగ? అనే ప్రశ్నను ప్రతివాడు ఎదుర్కొంటాడు. దీనిని మానవుని పెరుగుదలతో పోల్చి చూద్దాం. సాధారణముగా, మనం ఎక్కువ తినే కొలదీ ఎక్కువ బరువెక్కుతాం. దీనితో గమనించవలసిన మరికొన్ని విషయాలుకూడ ఉన్నాయి. అవి ఆరోగ్యము, వ్యాయామము మొదలైనవి. అయితే అధిక కేలరీలు, విటమిన్లు మనం గైకొనే కొలదీ మన బరువు ఎక్కువ అవుతాది. సంఘం అభివృద్ధి జెందాలంటే దేవుని వాక్యమనే బలమైన ఆహారాన్ని ఆకలిగొన్న ఆత్మలకు భుజింపజేయడం అవసరం. దేవుని వాక్యం ఎంత ఎక్కువ భుజింపచేయబడితే అంత ఎక్కువగా సంఘం అభివృద్ధి జెందుతాది.

తరువాత ప్రశ్నకు జవాబియ్యడం కొంచెం కష్టం. ప్రజలకు దేవుని వాక్యం వడ్డించే చాకచక్యమైన విధానాలు యేవి? కొన్ని పద్ధతులు మరి కొన్నిటికంటే బాగా పనిచేస్తాయి. మొదటి శతాబ్దపు సంఘము త్వరితగతిని అభివృద్ధిజెందింది గనుక కొన్ని చాల మంచి పద్ధతులు వినియోగింపబడ్డాయి. మొదట మూడువేలమంది బాప్తిస్మం పొందారు (అపొ. కా. 2:41). అపొస్తలుల కార్యముల గ్రంథం అంతా సంఘముయొక్క ఆశ్చర్యకరమైన అభివృద్ధిని గూర్చిన వివ

రణయే. మనం వారిని అనుకరించడం యెలా? విజయాన్ని సాధించిన వారి విధానాల మూలసూత్రం యేమైనా వున్నదా? వున్నది-అపొస్తులుల కార్యముల గ్రంథములో.

"ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపొ.కా. 5:42). ప్రభువు సంఘము అభివృద్ధి జెందాలని మనం కోరుచున్నట్లయితే మనం ప్రతి దినము బోధించాలి. ఆదివారం ఒకసారి, బుధవారం ఒకసారి బోధిస్తే సరిపోదు. మానవ శరీరానికి వారాని కొకసారి మాత్రమే ఆహారం యిస్తే అది పెరుగదు. అతడు బరువు కోల్పోతాడు, చివరకు రోగి అవుతాడు అట్లే మనం వారానికొకసారి మాత్రమే దేవుని వాక్యాన్ని భుజించి ఫలితాలను కనుగొనలేము.

రెండవదిగా, సంఘము అభివృద్ధిజెందాలంటే మనము ప్రతిచోట బోధించాలి. ఆదిమ సంఘము చర్చి బిల్డింగులలోను, ఆరాధన స్థలములలోను మాత్రమే బోధించలేదు. వారు సమాజ మందిరములలోను, సంత వీధులలోను, ఇంటింటను ప్రకటించుచుండిరి (అపొ.కా. 5:42; 14:1). ఇంటింట బోధించుట వలన సంఘము బలముగా అభివృద్ధి జెందే గొప్ప అవకాశం అందులో యున్నది. కొంతమంది ఆరాధన స్థలాలకు రావడానికి మొదట్లో యిష్టపడరు. వారొక మిత్రుని యింటికి వెళ్ళి ఒక కప్పు కాఫీ లేక టీ త్రాగి బైబిలు నుండి ఒక చిన్న పాఠాన్ని వినడానికి యేమీ అభ్యంతర పడరు. స్థానిక సంఘాలు వారంలో ప్రతి దినము యిట్టి ఇంటింటా కూటములు జరిపించవచ్చు. ఆ సంఘంలో బోధించడానికి ఆసక్తిగల వారుంటే ఈ కార్యక్రమం జయప్రదం కాగలదు. ఉదాహరణకు ఒక స్థానిక సంఘం నాలుగు కూటాలను జరిపించుచున్నట్లయితే కనీసం నలుగురు ఉపదేశించేవారు కావాలి. ఈ నలుగురిలో ఒక్కొక్కరు నెలకొక పాఠాన్ని సిద్ధపరచి ఆ నాలుగు గృహాలలో బోధించాలి. ఆదిమ సంఘము యిట్టికూటములను జరి

పించేది. వారు త్వరితంగా అభివృద్ధి చెందారు (రోమా 16 : 6; 1 కొరింథీ 16:19, కొలస్స 4:15; ఫిలేమోను 2).

మూడవదిగా, సంఘము అభివృద్ధిచెందాలంటే మనం ప్రతి వ్యక్తికి బోధించడానికి ప్రయత్నించాలి. మనం సర్వ జనాంగములకు బోధించాలి (మత్తయి 28:19), సర్వసృష్టికి బోధించాలి (మార్కు 16:15), సమస్త జనములలో బోధించాలి (లూకా 24:47). సువార్త విషయంలో ఎవడు అంటరానివాడు కాడు. అందరు రక్షింపబడాలని దేవుడు కోరుచున్నాడు, ఆయన పక్షపాతి కాడు. ఈవిధంగా మనము ఆయనను అనుకరించాలి.

నాలుగవదిగా, సంఘములో యున్న ప్రతి సభ్యుడు క్రైస్తవేతరులకు సువార్త బోధించాలి. యేసు 12 మందికి శిక్షణ యిచ్చాడు. ఈ 12 మంది పని అంతా తామే చేయలేరు. గనుక వారు యితరులకు శిక్షణ యిచ్చారు. పౌలు తిమోతికి బోధించుటకు శిక్షణ యిచ్చాడు. అయినను తిమోతి ఒక్కడే చేయలేడు గనుక, "నీవు నావలన వినిన సంగతులను యితరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" అని అతనికి చెప్పాడు (2 తిమోతి 2:2). సంఘములో ప్రతి సభ్యుడు బోధించగలడు. యితరులకు బోధించే మనుష్యులు మనకు కావాలి. స్త్రీలలో యితర స్త్రీలకు బోధించేవారు మనకు కావాలి. యౌవనస్థులలో యితరులకు బోధించేవారు మనకు కావాలి.

సంఘము అభివృద్ధి చెందాలంటే ప్రతి సంఘసభ్యుడు, ప్రతి రోజు, ప్రతిస్థలంలో, ప్రతివానికి బోధించాలి. అంటే వారానికొక్క సారి మాత్రమే కూడుకొని ఆరాధన జరుపుకొనడంకంటే మనం ఇంకా ఎంతో ఎక్కువ చేయాలి. అభివృద్ధిచెందే సంఘాలు కలిగి యుండేలాగున మనలో ప్రతివాడు ఎక్కువ కృషిచేయుదము గాక.

—స్టీవ్ విలియమ్స్

# అధిక నీతి

"శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశింప నేరరని మీతో చెప్పుచున్నాను" (మత్త 5:20).

"అధికముగా నీతిమంతుడవై యుండకుము. అధికముగా జ్ఞానివి కాకుము. నిన్ను నీవేల నాశనము చేసికొందువు?" (ప్రసంగి 7:16).

పై రెండు వచనములు ఒకదానికొకటి భిన్నముగా తోచుచున్నవా? ఒక్క ఆత్మవలన వ్రాయబడిన ఈ మాటలు ఎన్నడునూ భిన్నము కావు. "దేవుడు నమ్మదగినవాడు గనుక మేము మీకు చెప్పిన వాక్యము అవునని చెప్పి కాదనునట్టుగా ఉండలేదు" (2 కొరింథి 1:18).

శాస్త్రుల, పరిసయ్యుల నీతి ఎట్టిది? "వారు చేయుదురే గాని చేయరు." మనుష్యులకు కనబడు నిమిత్తము తమ పనులన్నియు చేయుదురు. మనుష్యులకు నీతిమంతులుగా కనబడుచుందురు (మత్త 5:19, 23:3-5; 28).

గనుక వారి నీతికంటె అధికముగా నీతికలిగి ఉండాలి. అది క్రమమే. అయితే అధికముగా నీతిమంతుడవై యుండకుము అనుటలో అర్థమేమి?

దేవుని నీతి + స్వనీతి = అధిక నీతి.
దేవుని జ్ఞానము + తన జ్ఞానము = అధిక జ్ఞానము.
(రోమా 10:2, 3; 1 కొరిం 1:21).

బైబిలు ఉపదేశ క్రమమును రోమా 6:17 అనుసరించి, దేవుని నీతిని కనుగొని దాని ప్రకారము చేయుచూ ఇతరులకు బోధింపవలెను. ఇట్లు చేయుటవలన సంపూర్ణమైయున్న దేవుని చిత్తమును నెరవేర్చి, (రోమా 12:2) నీతిమంతుడుగా తీర్చబడుదువు (రోమా 3:20-26).

క్రీస్తు బోధయందు నిలిచియుండుట దేవుని నీతియై యున్నది, క్రీస్తుబోధను విడిచి ముందుకు సాగుట అనగా క్రీస్తు బోధింపని సిద్ధాంతములను కలిగియుండుట అధికనీతిని చేసి నిన్ను నీవు నాశనము చేసికొనుటయే (2 యోహా :9, 10).

ఆయా సంఘములవారు కలిగియున్న అనధికారపు సిద్ధాంతములలో కొన్నింటిని ఈ దిగువ చూడుడి (అ.కా. 15:24).

1. తమ సంఘమునకున్న పేరు తమకుతాముగా నియమించుకొన్నదేగాని క్రీస్తు తన సంఘముకొరకు ఇచ్చిన పేరుకాదు. ఇది స్వనీతియే (అ.కా. 20:28, మత్త 16:18, రోమా 16:16).

2. దర్శనముద్వారా దేవుడు మాటలాడి, పాపులకు రక్షణనిచ్చును, రోగులకు స్వస్థత ఇచ్చును, దర్శనముద్వారా దేవుడు సేవకు పిలచును, పిలచెను అని బోధించుచున్నారు. ఇట్టిబోధ క్రీస్తు ఆజ్ఞలలో లేదు. (మార్కు 16:16, యాకో 5:13, 1 తిమొ 5:23, 2 తిమొ 3:10-11, 2 థెస్స 2:14-15) ఇదియు స్వనీతియే.

3. ఒకే వ్యక్తి కొన్ని స్థానిక సంఘములపై అధ్యక్షుడుగా ఉండుట, బోధకుడు రెవరెండు అని పిలువబడుటను గూర్చి క్రీస్తు ఆజ్ఞాపించలేదు (ఫిలి 1:1, హెబ్రి 13:7, 17, కీర్త 111:9). గురువులని కూడ పిలువబడకూడదు. ఇది డాంభికులవలన కలిగిన దుర్బోధ. ఈలాటివారిని గూర్చి జాగ్రత్త అని క్రీస్తుచెప్పెను. (లూకా 20:45-47, మత్త 23:5-12).

4. స్వస్థతపరచు కృపావరములు గలవారివలన మొదటి శతాబ్దములో జరిగిన స్వస్థత విధమును గమనించండి :

1. వచ్చిన రోగులందరు బాగుపడిరి.
2. రోగులు వెంటనే బాగుపడిరి.
3. పూర్ణముగా రోగము పోయేది.

(అ.కా. 5:16, 3:7, 16).

అయితే ఇప్పటి స్వస్థత కూటాలలో అట్టి రుజువులు లేవు, వాయిదా ప్రార్థనలు, మునుపటిమీద కొంచెం నయం అను సాక్ష్యాలు చెప్పిస్తూ నటిస్తున్నారేగాని నిజములేదు, కారణం? వరము ద్వారా స్వస్థతపరచు క్రియము నిలిచిపోయెను. అయితే ఈ విషయమును తెలిసికొనుటకు సరిపడిన లేఖన అనుభవము లేనివారు తమ్మును తాము మోసగించుకొనుచూ ఇతరులను మోసపుచుటకు స్వస్థత కూటములు జరుపుచున్నారు. ఇదికూడ స్వనీతియే. (హెబ్రీ 2:3-4, మార్కు 16:20).

5. క్రైస్తవ ఆరాధనలో పాటలద్వారా దేవుని స్తుతించుటను గూర్చి వ్రాయబడెను గాని చప్పట్లు కొట్టుట, వాయిద్యములు వాయించుటనుగూర్చి క్రీస్తు వాక్యములో వ్రాయబడలేదు (మత్త 26:30, 1 కొరి 14:15, యాకో 5:13, అ.కా. 17:25). అయితే మనుష్యులను ఆకర్షింపగోరువారు వాయిద్యములను కల్పించుకొని వ్యర్థముగా ఆరాధించుచున్నారు (మత్త 15:7-8). ఇదియూ స్వనీతి కార్యమే (ఆమో 6:5).

ఇంతకు బైబిలునుండి దేవుని సంపూర్ణ చిత్తమును గ్రహించక పోవుటచేతనే ఆయా సంస్థ నాయకులు సంఘముల నట్లు నడిపించుచున్నారు (రోమా 12:1-2).

6. పరిశుద్ధాత్మవలన (అన్య భాషలు) ఇతరుల భాషలలో దేవుని గొప్పకార్యాలు వివరించు పద్ధతి (అ.కా. 2:4, 6, 7, 8, 11, 10:45-46) ఆగిపోయెను (1 కొరిం 13:8-13). ఇప్పటికిని అన్యభాష లంటూ ఏవో శబ్దాలుచేసి గోలపెట్టుట శరీరమును కదుపుకొనుట క్రియ మాత్రమే (1 యోహా 4:6). ఇట్లు చేయుట అధికనీతిని కోరుట మాత్రమే. లేఖనమును నమ్మండి.

7. మత్త 6:16-18 లో ఉపవాస ప్రార్థనలు రహస్యముగా చేయవలెనని ఉండగా, బహిరంగముగా ఉపవాస కూటములు జరుపుట, బహిరంగముగా 40 దినములు ఉపవాసం ప్రకటించుట తమ ఉపవాస

మనుగూర్చి జనములలో పత్రికలలో ప్రకటించుట (1 తిమొ 4:1-2). క్రీస్తు బోధను విడిచి ముందుట పోవుట కాదా? (2 యోహా : 9, 10). "అధికముగా నీతిమంతుడవై యుండకుము... నిన్ను నీ వేల నాశనము చేసికొందువు?" (ప్రసం 7:16). బైబిలు దేవుని వాక్యమని నిజముగా నమ్ముదము (2 కొరిం 1:18-20).

"మీలోనున్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను, భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి..." (1 పేతు 3:15-16).

సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడినవని ప్రత్యక్ష పరచబడునట్లు వెలుగు నొద్దకు వచ్చును" (యోహా 3:21).

—పాల్ గూటం, గొల్లవిల్లి

---

## అపవాది
## (*The Satan*)

లోకారంభము నుండి అంతము వరకు మానవునికి అతి భయంకరమైన శత్రువు సాతాను. అతడు మధ్యలో వచ్చిన పిశాచముగా యొక వస్తువు గాని కాదు. అతడు ఒక దురాత్మ గాని మానవ వూహా కల్పితము గాని లేదా మధ్యయుగంలో ప్రాబల్యము వహించిన యాజకుడు గాని కాదు. దైవత్వములో గల ముప్వురును ఈ సార్వత్రిక జగతిలో అధిక ప్రాబల్యము వహించిన వారు కాగా సాతానును చతుర్థవ్యక్తిగా పేర్కొన వచ్చును. అయితే సాతాను ఎక్కడివాడు? అతని ఆరంభమెట్టిది? దేవుడు దురాత్మను సృజించినాడా? అయినచో ఎందుకు, యెట్లు సృజించెను? మున్నగు విషయములు పరిశీలించుదము.

చార్లెస్ బి. హాడ్జ్ అను పండితుడు శతాబ్దముల తరబడిగల కొన్ని గ్రంథములను అధ్యయనం చేసి వ్రాసిన తన స్వీయ రచన

"సాతానును గూర్చిన లేఖన పఠనము" నందు కొన్ని ప్రాథమిక సిద్ధాంతములను విపులీకరించినాడు. అవి :-

1) రబ్బీల బోధ : వీరు యూదమత బోధకులు. దేవుడు ఆరవ దినమందు లూసీఫర్ (సాతాను) ను సృష్టించి అతనికి భూభాగము నొసగెనని వీరు బోధించెడివారు. అటుపిమ్మట దేవుడు మానవ రూపముతో నొక నూతన జీవిని సృష్టించగా లూసీఫర్ అతని అనుచరులు ఈర్ష్యారోషములతో దేవునిపై తిరుగబడినారను సిద్ధాంతమును వీరు బోధించెడివారు. అయితే ఈ సిద్ధాంతము కల్పితమని క్రైస్తవులు గ్రహించగలరు.

2) సంఘ పాదిరీల బోధ : ఆది 6:1-2 వాక్యప్రకారము దేవదూతలు మానవస్త్రీల కలయికవలన అపవాది వాని అనుచరులు ఉద్భవించిరని సంఘ తొలిదశలో పాదిరీలనువారు బోధించెడివారు. గాని దేవదూతలు పెండ్లి చేసుకొనేరవు అని మత్త 22:30 లో లేఖనము ఘోషించుచున్నది.

3) కొందరి బోధ : తాను చేయ నిష్టపడని కీడును చేయుటకు దేవుడే సాతానును సృష్టించెనని మరికొందరు బోధించెడివారు. గాని దేవుడెవనిని శోధింపడని యాకోబు 1:13 లో వ్రాయబడి యున్నది. పైగా ఆయన దుర్నీతిని ద్వేషించునని హెబ్రీయుల గ్రంథకర్త 1:8 లో చెప్పుచున్నాడు.

4) సాతానుగూడ ఒక దూతయే : సాతాను ఒక దూతగా సృష్టింపబడెననియు, అటుపిమ్మట అతడు దుర్మార్గుడుగా మారెననియు (2 పే. 2:4) అనేకమంది క్రైస్తవ పండితులు నమ్ముదురు. వీరి వాదన వాక్యముతో ఏకీభవించుచున్నది గనుక యిది సత్యమైన బోధ యని మనము నమ్మవచ్చును.

సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితినని యేసు చెప్పెను (లూకా 10:18). సాతానుడు దుష్టుడుగా మారక

మునుపు అతడుత్తముడుగా నుండెనను సంగతి మనకు తెలియును (యెహె 28:15). "నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడువరకు ప్రవర్తనలో నీవు యథార్థవంతుడవుగా నుంటివి". సాతానుడు దేవునిచే సృష్టింపబడిన యొక జీవి మాత్రమే. అయితే ఆది లేనివాడు దేవుడొక్కడే (కొలస్స 1:15-17, యోహా 1:1-3).

లూసీఫర్ సంపూర్ణ సౌందర్యుడని యెహె 28:12 లో విశదమగుచున్నది. మానవునికి కంటకప్రాయమైన శత్రువగు సాతాను అత్యధిక కుయుక్తి గల్గిన మేధాసంపన్నుడు. అతడు జ్ఞాని. (యెహె 28:12). వానికి జ్ఞానముకంటె సౌందర్యాతిశయము మెండు. "నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించినవాడవై, నీ తేజస్సు చూసుకొని నీ జ్ఞానము చెరుపుకొంటివి. కావున నేను నిన్ను నేలను పడవేసెదను రాజులు చూచుచుండగా నిన్ను హేళన కప్పగించెదను" (యెహె 28:14-16). అపవాది దేవునియొక్క పరిశుద్ధ పర్వతమునకు నిరాటంకముగా వెళ్ళగలిగెడివాడు. "అభిషేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి". దేవుని సింహాసనమునకు ఆశ్రయముగా నుండుటయు, కావలి కాయుటయు కెరూబులయొక్క విధియని మనకు తెలియును. ఏదేను వనమునకు కావలిగా కెరూబు లుంచబడెను (ఆది 3:24). ప్రత్యక్ష గుడారములో గల మందసమునొద్ద కెరూబులు గలవు (నిర్గ 25:22). వీటినిగూర్చి యింకను యెహె 10:1-22, ప్రక 4:8-11 లో చదువగలము.

ఇంతటి గొప్ప సౌశీల్యము తరుణము లున్నప్పటికి దోషము తన మార్గములో లూసీఫర్‌ను కనుగొనెను. సాతానుకు తన దోష ఫలితముగా ఏమి సంభవించెనో యెహె 28:16 లో చూడగలము. "గనుక దేవుని పర్వతముమీద నీవుండకుండ నేను నిన్ను అపవిత్ర మచితిని. ఆశ్రయముగానున్న కెరూబూ కాలుచున్న రాళ్ళమధ్యను

నీవికను సంచరించవు. నిన్ను నాశనము చేసితిని". సాతాను ఎందుకు నాశనమాయెనో యెహెజ్కేలు యిలా వివరించుచున్నాడు. "తేజో నక్షత్రమా, వేకువచుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి! జనములను పడగొట్టిన నీవు నేల మట్టమువరకు ఎట్లు నరకబడితివి! నేను ఆకాశమున కెక్కిపోయెదను. దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును. మేఘమండలముమీది కెక్కుదును. మహోన్నతునితో నన్ను నేను సమానునిగా చేసికొందును" అని నీవు మనస్సులో అనుకొంటివిగదా (యెషయా 14:12-14). గనుక ఈ క్రింది విషయములు సాతాను నాశనమునకు హేతువులని చెప్పవచ్చును. అవి :-

1) "నేను ఆకాశమున కెక్కుదును" అని సాతాను తలపోయుచు అద్వితీయ దేవుడు వసియించు వున్నత స్థలములయందు వసియింప ఆశపడెను. అయితే దేవదూతలు దేవునికంటె దిగువ స్థాయిలోనే వసియింపవలెనని లేఖనము చెప్పుచున్నది. గాని మృత్యుంజయుడైన క్రీస్తు వీటన్నిటికంటె అత్యధికముగా హెచ్చించబడెనని ఎఫెసి 1:20-21 లో వ్రాయబడినది. సాతానుడైతే దేవదూతలతో నివసించుచున్నప్పటికి తన విధులనుబట్టి భూమికి మిగిలిన స్థలములకు నిరాటంకముగా వెళ్ళగలిగెడివాడని యోబు 1:6 లో చదువగలము. అతనియొక్క అపవిత్రత, స్వార్థప్రియాభిలాషలచే దేవునివలన నిర్ణయింపబడిన నివాసము కంటె అధిక ప్రాబల్యముతో భిన్నముగా మహోన్నతునివలెనుండవలెనని మనస్సులో నిర్ణయించుకొని తన కొరకు దేవునితో సమానముగా నుండు నొక శాశ్వత స్థానముకొరకు ప్రాకులాడుట ప్రారంభించెను.

2. "దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చించెదనని" సాతాను భావించెను. నక్షత్రములనుగూర్చి యోబు 38:7, కీర్త 19 లో చదువగలము. అవి దేవుని శక్తిని వివరించుటకుతప్ప

వాటికి జీవములేదు. యోబు గ్రంథంలో గల ఉదయ నక్షత్రములు, దైవపుత్రులు ఈ రెండు పదములు కూడ దేవదూతలను సూచించుచున్నవి. అనగా దేవుని ప్రధాన దూతలైన మిఖాయేలు, గాబ్రియేలను వారలకంటె హెచ్చుగా తన అధికారమును స్థాపింపవలెనని తలంచెను.

3) "ఉత్తర దిక్కునను్న సభాపర్వతముమీద నేను కూర్చుందును". ఈ వాక్యభాగములోని "పర్వతము" అను పదము భూమిపై గల దైవాధికారమును సూచించుచున్నది (యెష 2:1-4). సభ అను పదము సంఘమును సూచించుచున్నది. ఉత్తరదిక్కునను్న సీయోను పర్వతమునుండి మెస్సియా పాలించునని కీర్తన 48:2 లో వ్రాయబడినది. ఇది ఆత్మీయ పరిపాలనయే తప్ప అక్షరార్థమైన దివిసంబంధిత వియ్యేళ్ళ పరిపాలన కాదని మనము గ్రహించవలెను. సంఘము, జీవముగల దేవుని పట్టణము, పరలోక యెరూషలేము, సీయోను పర్వతములను పోలియున్నదని (హెబ్రీ 12:22) వ్రాయబడినది. ఈ విధముగా లూసీఫర్ ప్రభువైన మెస్సియా పరిపాలనలో పాలు పొంద గోరెననునది అసత్యముగాదు.

4) "నేను మేఘమండలముమీది కెక్కుదునని" సాతాను భావించెను (నిర్గ 16:10). అప్పుడు యెహోవా మహిమ 'ఆ మేఘము' లో వారికి కనబడెను (నిర్గ 40:34). 'మేఘము' ప్రత్యక్ష గుడారమును కమ్మగా యెహోవా మహిమ మందిరమును నింపెను (1 రా 8:10). మేఘారూఢుడై వచ్చెదనని యేసు చెప్పెను (మత్త 24:30, అ.కా 1:9). మేఘము ఆయనను కొనిపోయెను. పాత క్రొత్త నిబంధనలో 'మేఘము' అను పదము దేవుడు తన ప్రజలతో అన్యోన్య సహవాసము గల్గియుండుట అని మనము భావించవచ్చును. అయితే నూతన నిబంధనలో మేఘములు క్రీస్తుకు వాహనములని మనము చదువుచున్నాము. దైవత్వమునకు సంబంధించిన ఈ మహిమనుకూడ అధిగమించెదనని సాతానుడు భావించెను.

5) "నేను మహోన్నతునివలె నుందునని" సాతాను తలపోసెను. సృష్టమేదియు సృష్టికర్తతో సమానముగా నుండజాలదని వానికి తెలిసియున్నను సాతానుడు దేవునివలె నుండగోరెను. భూమ్యాకాశములు రెండింటిపై నను అధికారము సంపాదించవలెననెడి దృఢ సంకల్పము లూసీఫర్‌నకు కలిగెను. దేవునిని ఆరాధించుటకు బదులుగా తనే పూజింపబడవలెనని అతడు కోరెను. ఈ పై కారణములనుబట్టి సాతానుడు క్రిందికి త్రోయబడెనని మనము లేఖనములద్వారా గ్రహించగలము.

ఎడ్వర్డ్ పి. మైయర్స్ తన స్వీయ రచనయైన "దేవదూతలను కూర్చిన పతనము" అను గ్రంథంలో యిట్లు వ్రాసెను. లూసీఫర్ ఒక వ్వడు సత్‌ప్రవర్తన గలవాడైన దేవదూతయనియు, స్వార్థప్రియాభిలాష, అత్యధిక స్వేచ్ఛ, శ్రేష్టత్వములను కోరి దేవునిపై తిరుగుబాటు చేసి తన స్థానమును పోగొట్టుకొనెననియు వ్రాసెను. ఈ అభిప్రాయముతో మనము ఏకీభవించినట్లయితే మంచి, చెడు ఈ రెండును ఆదినుండి నిలచియున్నవను దుర్బోధలకు దూరముగా యుండగలము.

—బి వి. కుమార్, తిమ్మాపురం.

---

బైబిలు గ్రంథం దేవుని వాక్యం - 8

## బైబిలు - పురావస్తు శాస్త్రము

### *(The Bible and Archaeology)*

పురాతన పట్టణములయొక్కయు స్థలములయొక్కయు శిథిలములను పరిశోధించి వివరించునది పురావస్తుశాస్త్రము. బైబిలు యథార్థమని నిరూపించుటకొరకు దీనినుండి అనేక ఋజువులు గైకొనబడినవి. పురాతత్వ శాస్త్రజ్ఞులు వెలికి తెచ్చిన సంగతుల నన్నిటిని మనము ఒక చిన్న అధ్యాయములోనే చూచుకోలేము. అయినను ఈ క్రింద కొన్ని విశేష పరిశోధనలను పొందుపరచుచున్నాము.

ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తులో పట్టుబడియున్నప్పుడు నిర్మించిన వాటిలో పీతోము పట్టణమొకటి (నిర్గమ 1:11). ఇటీవల ఆ పట్టణపు శిథిలములు కనుగొనబడెను. దాని గోడల ఇటుకలు కొన్ని గడ్డితో చేయబడినవనియు, కొన్ని గడ్డిలేకుండ చేయబడినవియునై యుండెను. బైబిలు చెప్పు సమాచారముతో యిది పరిపూర్ణముగ ఏకీభవించుచున్నది. ఇటుకలు చేయుటకు మొదట ఇశ్రాయేలీయులకు గడ్డి ఈయబడెననియు, అటుతరువాత వారు వెళ్లి తామే గడ్డి కూర్చుకొనవలెననియు అయినను ఇదివరకు చేసిన యిటుకల లెక్కలో ఏమాత్రము తక్కువ చేయకూడదనియు ఫరో వారి నాజ్ఞాపించెను (నిర్గమ 5:7, 8).

బైబిలు సంగతులు సత్యములని నిరూపించు మరియొక ఉత్సాహజనక సంఘటన దానియేలు గ్రంథమందు కలదు. అందు బెల్షస్సరు కల్దీయులకు రాజై యుండెనని వ్రాయబడెను. కాని బబులోను పాలకుల పట్టిక అంతా పూర్ణముగ లభించినను అందు ఆ పేరుగల రాజెవ్వడును లేడు. సరిగదా బెల్షస్సరు పరిపాలించుచుండెనని బైబిలు చెప్పు సమయమున ఆ పట్టికలో నాబోనిడస్ అను మరియొక రాజునుగూర్చి చెప్పుచున్నది. బెల్షస్సరు రాజని బైబిలు చెప్పు సమయాన్నే అతడు కూడ పాలించుచున్నట్లున్నది. చారిత్రాత్మక ప్రాధాన్యతగల ఈ విషయంలో బైబిలు దోషపూరితమని అనేకులు తలంచారు.

ఇక్కడకూడ పురాతత్వ శాస్త్రజ్ఞుల కృషివలన బైబిలు సత్యమని నిరూపింపబడినది. 1854 సంవత్సరములో సర్ హెన్రీ రాలిన్సన్ అనునతడు కల్దీయుల 'ఊరు' అను ప్రదేశమందు జరిపిన త్రవ్వకములలో అనేక ప్రాచీన రికార్డులు బయల్పడినవి. అందు పైన చెప్పబడిన నాబోనిడస్ అనునతని కుమారుడగు బెల్షస్సరునుగూర్చి చెప్పబడెను. ఇది రెండు విషయాలను ధృవపరచెను. మొదటిది, బెల్షస్సరు అనునతడు ఒకడుండెను; రెండవది బైబిలు చెప్పు సమయముననే అతడు జీవించెను. అయితే ప్రాచీన రికార్డులన్నియు అతని తండ్రి రాజై యుండెనని చెప్పుచుండగా అతడు రాజు ఎట్లగును?

1876 లో సర్ హెన్రీ రాలిన్‌సన్ మరియొక గొప్ప పరిశోధన గావించాడు. పురాతన బబులోనులో కొన్ని త్రవ్వకములు జరుపుచుండగా ప్రాచీన బబులోను, పారశీక భాషలలో వ్రాయబడిన కొన్ని రాతిపలకలను తన పనివారు కనుగొన్నారు. వాటిలో ఒకటి పర్షియా రాజగు కోరెషు బబులోను దండయాత్రనుగూర్చి అధికార పూర్వకముగా వ్రాయబడిన సంగతులను కలిగియుండెను. బబులోను పట్టబడునప్పటికి బెల్షస్సరు బబులోనును పాలించుచుండెనని దాని పతనమునందు అతడు మరణించెనని అందు వ్రాయబడెను. ఆ పట్టణ ముట్టడిలో బెల్షస్సరు పొడిచి చంపబడెనని బైబిలు చెప్పు సంగతితో యిది ఏకీభవించుచున్నది (దాని 5:30).

తరువాత పరిశోధనలవలన నాబోనిడస్‌ను అతని కుమారుడగు బెల్షస్సరును ఒకే కాలమందు రాజ్యమేలుచుండిరని తెలిసికొనబడెను. తన తండ్రి తాత్కాలిక పరోక్షతయందు బెల్షస్సరు రాజ్యమేలుచుండెను. దానియేలును ఆ రాజ్యములో మూడవ యధిపతిగా నియమించుట పై సంగతిని ఇంకా మనకు విశదీకరించుచున్నది (దాని 5:16). నాబోనిడస్ మొదటి అధిపతివలెను, బెల్షస్సరు రెండవ అధిపతివలెను, దానియేలు మూడవ యధిపతివలెను ఉండియుందురు. ఇట్టి గొప్ప పరిశోధనలలో బైబిలుయొక్క చారిత్రాత్మక సత్యముల నిరూపణలను మనలో చూడగలము. అందువలననే అది దైవావేశమువలన కలిగెనని మరియొకమారు నిర్ధారణ యగుచున్నది.

ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి వెలుపలికి వచ్చు సమయమున ఐగుప్తీయులనుండి విస్తారమైన బంగారమును వెండిని తీసికొనిపోయిరని నిర్గమకాండమునందున్న సంగతిని బట్టి నాస్తికులును, నిర్దేవులును కాటు వేయడానికి బైబిలు దొరికినదని తలంచారు. ఆ వెండి బంగారములే ప్రత్యక్ష గుడారమునకును, అందలి సామగ్రి కొరకును ఉపయోగింపబడెను.

ఇశ్రాయేలీయులు వారికి చెందని వస్తువులను తీసికొనిపోవుట అవినీతియని నిర్దేవులు మొదట ఆరోపించారు. తరువాత, అంత ప్రాచీనకాలమందు విస్తారమైన బంగారముండుట అసాధ్యమని ఆరోపించారు.

ఇశ్రాయేలీయులు వారికి చెందని వస్తువులను తీసికొనిపోయారని మనము తలంచ నవసరం లేదు. వారు ఐగుప్తీయులను వెండి బంగారు నగల నడుగవలసినదని చెప్పబడిరి (నిర్గమ 12:35, 36). గనుక ఇశ్రాయేలీయులు వారితోకూడ తీసికొనిపోయినవేమైనను అవి ఐగుప్తీయులచే స్వేచ్ఛాపూర్వకముగా వారి కీయబడినవి. అదియునుగాక, "యెహోవా ఇశ్రాయేలీయుల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను" అని వ్రాయబడి యుండుటచే, పై సంగతి ఆశ్చర్యము కాదు (నిర్గమ 11:3; 12:36). ఐగుప్తీయులు భయంకర తెగుళ్ళనుభవించిన తరువాత మరల దేవుని యుగ్రత వారిపై నిలిచియుండ రాదను భావముతోను, దేవుని సంతోషపరచు నుద్దేశముతోను వారు ఇశ్రాయేలీయులకు విస్తార దానముల నిచ్చిరనుట సంశయాస్పదము కాదు.

పురాతత్వశాఖ ఇటీవల మరల అనేక వాస్తవములను త్రివ్వి బయటకు తెచ్చినది. అనేక ప్రాచీన ఐగుప్తీయుల సమాధులు కనుగొనబడ్డాయి. ఆ సమాధుల నిండుగ విస్తారమైన బంగారము కనుగొనబడినందున ఆ కాలమందు బంగారము విస్తారంగా యుండెననుట సంతృప్తిగానే యున్నది. దానినిగూర్చి ఒక పురాతత్వ శాస్త్రవేత్త చెబుతూ "మన్నువలె ఆ కాలమందు బంగారము విస్తారముగనుండెను" అని చెప్పాడు. ఈ పరిశోధనల సహాయమువలన ఐగుప్తీయులు హెబ్రీయులకు విస్తారమైన బంగారమును, వెండిని యిచ్చిరనుట సమంజసమే.

మోషే కాలమునాటి ప్రజలకు వ్రాయడం తెలియదు గనుక

బైబిలునందున్న మొదటి 5 పుస్తకాలను మోషే వ్రాసి యుండెనని కొందరి వాదన. అయితే ఇటీవల జరిపిన పరిశోధనల ఫలితముగా మోషే కాలమునసే గాక, అతనికి 500 సంవత్సరములకు ముందునుండే ప్రజలు వ్రాయడం ఎరుగుదురని బయల్పడింది.

పురాతత్వ పరిశోధనలలో నిజానికి మనము చెప్పుకొనలేనన్ని సత్యములు కనుగొనబడ్డాయి. ప్రతి దినము క్రొత్త పరిశోధనలు [illegible] వించబడుచున్నాయి. ప్రతి శాస్త్రయుక్త పరిశోధన బైబిలును [illegible]ప పరచుచు దాని లేఖకులు "పరిశుద్ధాత్మ చే నడిపింపబడినవారై దానిని లిఖించిరి" యని నిరూపించుచున్నది.

—మోరిస్ బెయిలీ.

---

[illegible]మె నారి యనబడును-5

# చెరిసగము
## *(50 : 50)*

ఒక మిత్రురాలు తన వివాహం కొరకు ఆసక్తితో ఎదురు [illegible]చుచున్నది. మేమిద్దరం చెరి సగంగా యుంటాము గనుక సంతో[illegible]గా యుంటామని ఆమె చెప్పింది. వివాహంతో ఆమె తనవంతును, [illegible] భర్త అతని వంతును నెరవేరుస్తారని అందువలన వారి వివాహ [illegible]తం విజయవంతమౌతాదని ఆమె ఉద్దేశం.

ఆమె నేర్చుకోవలసింది ఎంతో యున్నదని గ్రహించి నాలో నేను [illegible]వ్వుకున్నాను. నీవు చెప్పింది చాలమట్టుకు బాగుంది గాని, నీకు వంట్లో [illegible]గా లేనప్పుడు, నీరసంగా యున్నప్పుడు, నిరుత్సాహంగా యున్న[illegible]ప్పుడు దాని సంగతి యేమిటి? అటువంటి రోజుల్లో నీకున్న శక్తినంతా [illegible]యోగించినా నీవు పదోవంతు మాత్రము పని చేయగలవు. నీ భర్త [illegible] వంతు పనిచేస్తే మిగిలిన 40% ఎట్లు పూర్తి అవుతుంది యని [illegible]డిగాను.

"ఓ, అలాగా..." అని ఆమె ఆలోచించసాగింది. [illegible]

అంటే కలసి పనిచేయడం, భాగస్వామికి తక్కువైనది సరిపడేట్లు చూడడం. ఎందుకంటే నీలో తక్కువైనది అతడు పూర్తి చేస్తాడు, చేయాలి.

మంచి వివాహ జీవితం అకస్మాత్తుగా ఆరంభించేయదు. వైభవంగా పెండ్లి జరిగించుకొని స్త్రీ పురుషులు కలసి సంసారం మొదలుపెట్టినంత మాత్రాన్నే అది అంతా అయిపోదు. సరిగదా అ దృఢసంకల్పముతో దినదినము కృషి సల్పేటట్టది.

యిద్దరు వ్యక్తులు ఏకమై పోవడం తేలికైనదికాదు. వివాహాని ముందు ప్రేమలో వారిద్దరు ఒకరినొకరు ఎరిగియుంటే బహుశ అది అం కష్టం కాకపోవచ్చును. ఒకరి నొకరు ఎరిగి యున్నా, ఒకరితో ఒక రోజుకు 24 గంటలు జీవించడం అనేది చాల వేరైనది. ఒండొరు వ్యక్తిత్వాలు, అలవాట్లు, విలువలు, ఆలోచనా విధానాలు చాల వేరై నవి కావచ్చును. ఒకరి జీవితం పై మరొకరి జీవిత ప్రభావంవ కొత్త మార్పులు సంభవించేటప్పుడు చిన్న చిన్న సంగతులే గొ విగా కనబడును. గనుక వివాహ జీవితంలో ఎక్కువ ఇచ్చిపుచ్చు కోవడం జరగాలి. అనేక 60 : 40, 30 : 70, 90 : 10 రోజులు ఉండాలి వీరిద్దరు విజయవంతంగాఏకమై యుండాలంటే భార్యాభర్త లిరువు విఫలులు కాకూడదని నిశ్చయించుకోవాలి. విజేయులవడానికి వా సంకల్పించుకోవాలి. ప్రతిరోజు వారు తమ సంకల్పం విషయంలో ప చేయాలి.

విజయానికి రెండు ముఖ్య మాత్రాలున్నాయి. మొదటిగా ఒండొరుల మధ్య సంభాషణకు ఎల్లప్పుడు ద్వారాలు తెరువబడి యుండాలి. ఏదైనా సమస్య ఉద్భవించినప్పుడు మనసులో దాన్ని ఎక్కడో దాచి పెట్టేసి, దాన్నిగూర్చి కుతకుతలాడుట మంచిదికాదు. దాన్నిగూర్చి ప్రశాంతంగా, పెద్దమనిషి తరహాగా సంభాషించుకోవాలి.

ఒక్కొక్కసారి భావోద్రేకము వలన సరియైన మాటలు రాకపోయినను, ఆ సమస్యనుగూర్చి చర్చించుకొని పరిష్కరించుకోవాలి.

భార్యాభర్తలు పెండ్లి జరుగగానే ఒండొరులతో సంభాషించుకొనడం మానివేస్తారు గనుక వారిద్దరి మధ్య సమస్యలు పరిష్కారం కాకుండా అలాగేయుండి పోతాయి. దినమంతటిలోను ఒకరితోనొకరు కొన్నిమాటలు పలుకుచు యుండవచ్చును. గాని అవి మామూలుగా ప్రతి దినం పనులలోను విధులలోను వచ్చే మాటలు కావచ్చును. అయితే ఒకరు మరొకరిని అర్థం చేసికొని, ఆ వ్యక్తిని కాంక్షించాలంటే, కావాలని ఒకరి భావాలను మరొకరికి వ్యక్తపరచాలి. వివాహ జీవితం విజయవంతం కావాలంటే ఒకరి తలంపులను గూర్చిగాని, సమస్యా పరిష్కార విధానాన్ని గూర్చిగాని మరొకరితో సంభాషించుకోవడం అత్యవసరం.

తరువాత, అత్యవసరమైన అంశం ఏమంటే ఒకరినొకరు క్షమించుకోవడం. నేను పరిపూర్ణురాలనైతే నా భర్తనుండి పరిపూర్ణతను నేను కోరవచ్చును. అయితే మానవులు ప్రతిరోజు తప్పుచేస్తారు, తమ ప్రియులను ఏదోవిధంగా గాయపరుస్తారు. "నేను తప్పు చేసాను, నన్ను క్షమించండి" అని చెప్పడం మనం నేర్చుకోవాలి. మన భర్తలు తప్పు చేసినప్పుడు మనం నిజంగా క్షమించాలి. గతాన్ని వెనుక మరచి ప్రేమలో సహజీవనం చేస్తూ నూతనంగా ముందుకుసాగి పోవడానికి మనం నిశ్చయించుకోవాలి.

—బెట్టీ ఛోట్.

---

విశ్వాసవీరులు-11

## పట్టణాన్ని పడగొట్టిన విశ్వాసం

### (*Faith that Felled a City*)

"విశ్వాసమును బట్టి యేడు దినముల వరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను" (హెబ్రీ 11 : 30).

ఇక్కడ విశ్వాస వీరుల పట్టికలో చేర్చబడినది ఒక వ్యక్తికాదు గాని, ఒక జనసమూహము అంతా, ఇశ్రాయేలు ప్రజలు. యెహోషువ గ్రంథము 6వ అధ్యాయములో ఈ సందర్భము విపులంగా వ్రాయబడింది. గనుక మనము దానిని ధ్యానించి ఈ దిగువ సంగతులను గమనించుదాం.

## ప్రజలు దేవుని వాక్యమును వినిరి

యెహోషువ 6వ అధ్యాయంలోని మొదటి 5 వచనములలో ఇశ్రాయేలు ప్రజలు యెరికో పట్టణాన్ని ఏలాగు పట్టుకోవాలో దాన్ని గూర్చి దేవుడు యెహోషువకు ఇచ్చిన హెచ్చరికలున్నవి. దేవుని మాటలను యెహోషువ ప్రజలకు వినిపించాడు. వారు ఆరు రోజుల మట్టుకు రోజుకొక మారు పట్టణము చుట్టు తిరుగవలెను. యాజకులు నిబంధన మందసమును ఎత్తుకొని మోయుచుండగా ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఊదుచు ముందుగా నడువవలెను. ఏడవ దినమున వారు పట్టణము చుట్టు ఏడుమారులు తిరుగవలెను. యాజకులు బూరల నూదుచుండవలెను, ప్రజలు కేకలు వేయవలెను. అప్పుడు పట్టణపు గోడలు కూలును.

## ప్రజలు విశ్వసించిరి

అరణ్యమార్గమున ప్రయాణించుచున్నప్పుడు దేవుని శక్తిని చూచిన తరువాత, అద్భుతంగా యొర్దాను నదిని వారు దాటిన తరువాత ఇశ్రాయేలు ప్రజలకు దేవుని మాటలయందు దృఢమైన విశ్వాసం కలిగింది. వారు చేసే దాన్ని బట్టి ఒక గొప్ప పట్టణం యొక్క ప్రాకారాలు ఏలాగు కూలిపోతాయో వారెరుగక పోయినను, తాను చెప్పిన రీతిగా దేవుడు చేస్తాడని వారు విశ్వసించారు.

## ప్రజలు విధేయులయ్యారు

ఇశ్రాయేలీయులు దేవుని మాటలను నమ్మారని మనము ఎట్లు తెలిసికోగలము? దేవుని హెచ్చరికలకు వారు లోబడుట మనం

చూస్తున్నాము. దేవుడు చెప్పిన రీతిగా చేయకపోతే వారు దేవుని యందు విశ్వాసముంచలేదని మనం గ్రహించుకోగలము. విశ్వాసము క్రియాజనకమైన విధేయతను కోరుతాది.

## ప్రజలకు ఫలితం ఇయ్యబడింది

ఇశ్రాయేలు ప్రజలు దేవుని మాటలను విని విశ్వసించి విధేయత చూపినందువలన వారికి యెరికో పట్టణం అనుగ్రహించబడింది. అందువలన విశ్వాసవీరుల పట్టికలో వారు చేర్చబడ్డారు. వారు విధేయత చూపకయుంటే, దేవుడు వారికి ఆ పట్టణాన్ని ఇచ్చియుండునా? తప్పక ఇచ్చియుండడు! వారి విధేయతను బట్టి వారికి ప్రతిఫలం ఇయ్యబడింది.

## ముగింపు

ఇశ్రాయేలు ప్రజలు దేవుని మాటలను ఎట్లు వినవలసి వచ్చిందో అలాగే ఈనాడు మనముకూడ బైబిలులో లిఖింపబడిన దేవుని వాక్యాన్ని వినాలి. దేవుని వాక్యాన్ని విన్నా తరువాత మనం దానిని విశ్వసించాలి. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10 : 17). ఇశ్రాయేలీయుల విశ్వాసము ఎట్లు క్రియాపూర్వకమైనదో మన విశ్వాసము కూడ అట్లే దేవుని చిత్తానికి సంపూర్ణముగా లోబడేటట్లు చేయాలి. దాని ఫలితం? మనకు ప్రతిఫలం ఇయ్యబడతాది. పరలోక పట్టణం లోనికి ప్రవేశం అనుగ్రహింపబడతాది. విశ్వాసవీరుల పట్టికలో మన పేరు చేర్చబడతాది.

—డేవిడ్ జాన్సన్

---

గమనిక : సత్యవాక్కు పత్రిక మీకు ఒకటికంటె ఎక్కువ కాపీలు అందుచున్నయెడల, అదనంగా అందుచున్న మీ సత్యవాక్కు నంబరును దయచేసి వెంటనే తెలియజేయండి. ఇది చాల అవుసరం.

## బైబిలు సంభాషణ

ప్రశ్న : పాతనిబంధన దైవావేశమైనదని మీరు నమ్ముదురా?

జవాబు : ప్రతి లేఖనము దైవావేశమువలన కలిగినదని 2 తిమో 3:16, 17 చెప్పుచున్నది. పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడెనని పౌలు వక్కాణించాడు (రోమా 15:4). ఈ లేఖనములు, మిగతా అనేక లేఖనములు కూడ పాతనిబంధన దైవావేశమైనదని చెప్పుచున్నవి.

పాతనిబంధనను, దానిలో వాగ్దానము చేయబడిన క్రొత్త నిబంధనను మనము నమ్మాలి (యిర్మీ 31:31-34). పాతనిబంధన నెరవేర్చబడి పోయినదని చెప్పు క్రొత్తనిబంధనను మనము విశ్వసించాలి (ఎఫె 2 : 15; కొలస్స 2 : 14; హెబ్రీ 8 : 6-13; 9 : 15-17). యేసు సిలువమీద చనిపోయినప్పుడు పాతనిబంధన నెరవేర్చబడి పోయింది, క్రొత్తనిబంధన కొనబడింది. పాతనిబంధన దైవావేశము వలన లిఖింపబడినదే అయినను, క్రైస్తవులు క్రొత్తనిబంధన ప్రకారం జీవించి, ఆరాధించి, బోధించి, కృషిచేయాలి. ★

---

Regd. No. H/KD—45/KD. H.O.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

To
..............................
..............................
..............................
..............................